
ఎల్లప్పుడూ . . .




REGD. NO. 300188

''ఎమరాల్డ్'' బనియన్లనే వాడండి

మాత్రమే. వెంకటలక్ష్మి అంటే నాకు ప్రత్యేకమయిన ప్రీతి. ఆమెతో ఏదో మాట్లాడాలనిపిస్తుంది. అంతలోనే ఆమెను చూస్తూ అసలు విషయం మర్చిపోతాను.

వెంకటలక్ష్మి వయసేం చిన్నది కాదు. నాకు సరిపోతుంది. ఈ వయసులో ఆమెకు పెళ్ళి కావడం కష్టమే ముఖ్యంగా ఈ పరిస్థితిలో నేను పెళ్ళి చేసుకుంటాననే సరికి ఎగిరి పెళ్ళి కొప్పుకుంటుంది కాని ఆమెతో ఈ విషయం చెప్పడం ఎలా?

వెంకటలక్ష్మి చాలా సార్లు నన్ను తాకింది. కాని అనుకోకుండా తాకిందో, కావాలని తాకిందో నాకు తెలియదు కాని, ఆ తాకిడిని సొంతం చేసుకోవలని పించింది.

అనిపించిన తక్షణం ఆమెకు మరికొన్ని వస్తువులు కొనివ్వడం జరిగింది. నేనెందుకిస్తున్నానో బహుశా తెలిసే ఉంటుంది - ఇక ముందులా నిరాకరించడం చేయ లేదు.

ఒక్కో రోజు పొద్దు పడ్డా ఆ ఇంట్లోనే గడిపేస్తున్నాను రాత్రిలు కూడా. నా శ్రీమతి అలిగి దాని పుట్టింటికి పోయింది, అదీ ఒకందుకు మంచిదే అనిపించింది నాకా పరిస్థితుల్లో.

తెలుసుండి నేనా యింట్లో అసభ్యంగా ప్రవర్తించ లేదు. కాని ఈ రోజు మాత్రం వెంకటలక్ష్మిని చూసి నిగ్రహించుకోలేక పోతున్నాను.

# వెన్నెలరాత్రి

రచన: శ్రీ. ఎం. మాధవరెడ్డి.

ఆదివెన్నెలరాత్రి. చంద్రుడు తన దవళకాంతి దవళ మైన వస్త్రాన్ని ప్రకృతి కన్యమీద కప్పి కౌగిలించుకొని నిదుర పోతున్నాడు. ప్రకృతి కన్యకు యిష్టములేదు కాబోలు అటుయిటూ మెసిలింది. పచ్చని చెట్లు ఒక్కసారి అటు యిటూ ఊగాయి. అప్పుడే భోజనాలు చేసి పిల్లలు పడుకున్నారు గదాయని నేను, (గౌరవార్థము) శ్రీమతి వెన్నెలలో విహారిద్దామని పైకొచ్చాము. దొంగ నిద్రపో తున్న పిల్లలు మమ్మల్ని ఎప్పుడు చూశారో గాని ''నాన్నగారు! అమ్మా!!'' అంటూ పరుగెత్తుకొచ్చారు. 'నాన్నగారు ఒక కథచెప్పండి' నన్నుచుట్టేసుకొని మారాముగా అడిగింది చిట్టి. రాజా నేమో చెల్లెమాట తాళమేశాడు. ఇప్పుడేం కథల్లేవు, రేపు పొద్దున్నే చెప్తానని బుజ్జగించ బోయాను. ససేమిరా యిప్పుడే కావా

ఉదయాన్నే స్నానంచేసి కురుల చిక్కుల్ని విప్పు తోంది. నాగమల్లి చెట్టుకి జేరబడి ఎండలో వెంకట లక్ష్మి.

పసుపు రాసిన బుగ్గలు పసిడి కాంతుల్ని వెదజల్లు తున్నాయి. ఎప్పుడూలేని కోర్కెలు ఆమెపై ఉవ్వెత్తున లేస్తున్నాయి. మిగతా ముగ్గురు చెల్లెళ్ళూ స్నానం చేసా విడిలో అవతల ఉన్నారు. ఆమె వేపు అడుగు వేస్తున్నాను కాని గుండె దడదడలాడుతోంది. ఆమె వేపు ఎందుకు నడుస్తున్నానో నాకే తెలియదు,

దగ్గరకెళ్ళి ఆమె నున్నని భుజాన్ని చూస్తూ ఉండి పోయాను. ఆ సమయంలో నాకొక్కటి తట్టింది. 'ఆడది' అని తెలుస్తోంది లీలగా.

''లక్ష్మి'' వీపు వెనకగా చేతులు వేసి గుండెల కద్దు కున్నాను. బిత్తరపోయి చూసింది. ఆ విశాలమయిన కళ్ళల్లో నాకు కన్పించేది దీనత్వం అసహాయత.

లనీ కూర్చున్నారు వాళ్ళు. మా శ్రీమతి కూడ వాళ్ళ పక్షం చేశారి "పత్రికలకు కథలు రాస్తారు కాని పిల్ల అడిగినప్పుడు చెపుతే అరిగి పోతారేమో" అంది హేళనగా. ఇంత మంది కలిసి నామీద దండయాత్ర చేస్తే చెప్పక తప్పంది కాదు.

"అనగా అనగా ఒక ఊర్లో ఒక అబ్బాయి, ఒక అమ్మాయి ఉండేవారు" మొదలెట్టాను కథ.

"ఛీ! నాకు అబ్బాయి అమ్మాయిల కథలే మొద్దు, దేవతలున్న కథలు కావాలి" అంది చిట్టి.

"చిట్టీ! ఇది కూడ అలాగే వుంటుందే ఇది బాగా లేక పోతే, అప్పుడింకొకటి చెపుతానులే" అన్నాను ఒక హీరోలాగ.

మా శ్రీమతి కండ్లు మూసుకొని పడుకొంది, (నిద్ర పోయిందేమో!) మళ్ళి మొదలెట్టాను కథ.

"అయితే ఆ అబ్బాయి ఆ అమ్మాయి ఒకే క్లాసులో చదివేవారు. వాళ్ళ ఇళ్ళు కూడ ప్రక్క ప్రక్కనే వుండేది. అబ్బాయి అమ్మాయిని ప్రేమిస్తున్నాడు. కాని, అమ్మాయి తనని ప్రేమిస్తుందో లేదో అబ్బాయికి తెలియదు."

"ప్రేమిస్తున్నాడంటే ఏంటి నాన్నా!" పెద్ద సందేహము ముఖము పెట్టి అడిగింది చిట్టి.

నేను ఏమి చెప్పాలో తెలియక చూస్తూవుండగా మా రాజు "ఓష్ అది తెలియదా మొన్న మనము సినిమాలో చూడలేదు ఒక అమ్మాయిని, ఒక అబ్బాయి చేతులు పట్టుకొని పాటలు పాడుకూ వుంటారు" అన్నాడు గొప్ప సమస్యను గోటిమీద తేల్చేసినట్లు. మా చిట్టి కూడ అర్థమైనట్లు ముఖము పెట్టింది.

కాలేజిలో ఎప్పుడూ అమ్మాయి ముఖము చూస్తూ కూర్చునేవాడు ఆ అబ్బాయి. ఇద్దరు ఇండ్లకు ఒకేసారి వచ్చేవారు కాలేజినుండి. అమ్మాయి అనుకొందిగదా వీడెవడో పచ్చి రౌడి ఒక సారి బుద్ధి చెప్పాలనుకుంది.

"నేనైతే ముక్కు నేలకు రాయించే దాన్ని. మొన్న నేను మిఠాయి తింటుంటే పక్కింటి రాము నావెంట పడ్డాడు పెట్టమని. అయితే ముక్కు నేలకు రాయి పెడతానన్నాను." ఇది మా చిట్టి ఘనకార్యము. మేమంతా విన్నాము.

కాని అమ్మాయి అబ్బాయి చిరునవ్వు నవ్వే చిలిపి కళ్ళను చూచే సరికి మంచుగడ్డలా కరిగి పోయేది. ఆ రోజు ఆదివారం. అమ్మాయి మాటినీకి వెళ్ళి రాగానే అమ్మాయి తమ్ముడు పక్కింట అబ్బాయి యిచ్చాడని ఒక లెటర్ యిచ్చాడు. యిక అమ్మాయికి కోప మాగ లేదు. లెటరును కసికసి కొద్ది చింపేసింది. అబ్బాయి మీద చెప్పలేనంత కోప మొచ్చింది అమ్మాయికి. నోటి కొచ్చినట్టు "రాస్కెల్ బ్లడీ, డంకీ, మంకీ" అని యింగ్లీషు తిట్లన్నీ వల్లించింది. ఈసారి ఎలాగైనా బుద్ధి వచ్చేటట్టు చేయాలనుకుంది అమ్మాయి. అందుచేసిన ప్రతిజ్ఞ నెరవేరినట్టు. తనది నెరవేరాలని ఘాటైన ఉత్తరం వ్రాసింది. యిది మొదటిసారి కాబట్టి క్షమిస్తున్నాను ఈ సారి ఇలా చేస్తే వాళ్ళనాన్నగారితో చెప్పి బుద్ధి చెప్పిస్తానని వ్రాసింది. ఉత్తరం చూసే సరికి అబ్బాయికి చెప్పలేనంత నవ్వువచ్చింది. ఇది జరిగిన కొన్నిరోజులకు అమ్మాయి పెళ్ళి అయింది.

మా హృదయపూర్వకమైన దీపావళి అభినందనలు

★

ఎల్లప్పుడూ
హాలెండ్
ఇజిప్షియన్
బనియన్లనే
ఉపయోగించండి

TRADE MARK

* హాలెండ్ ఇజిప్షియన్.
* హిమోఫైన్. * బాబిఫైన్.
* చెడ్డీలు.

ఆంధ్ర ప్రదేశమంతటనూ ఏజెంట్లు కావలెను.

వివరములకు :

HOLLAND HOSIERY MILLS
14-(2) F, COLLEGE ROAD
TIRUPUR - 638602

"ఆ అబ్బాయి తానేనా" అని అడిగింది చిట్టి.

"విను మరి పెండ్లి పీటలమీద కూర్చున్న అబ్బాయి అమ్మాయిలు ఒకరిని ఒకరు చూసుకొని నవ్వుకున్నారు.

అమ్మాయి "నువ్వా!" అని చూపులతో అడిగింది.

అబ్బాయి "నేనే!" అని చూపులతో జవాబిచ్చాడు. ఇద్దరు సుఖంగా కాపురం చేస్తున్నారు.
'ఇంతకు అబ్బాయి లెటరు ఏమి రాసాడు అమ్మాయికింకా తెలియదు" అని మా శ్రీమతి వంక చూశాను. కండ్లు తెరచి పడుకొని వుంది శ్రీమతి.

"ఏమని రాసాడేం" అంది శ్రీమతి చిలిపిగా.

"ఏమని అంటే మీ కెమిస్ట్రీ నోట్సు ఒకసారి యిస్తారా! తిరిగి తొందరగా పంపిస్తాను".

కొంచెపు మా శ్రీమతిని చూశాను. మా శ్రీమతి ముఖము తెల్ల అయివుండచ్చును గాని వెన్నెల్లో తెలియ లేదు యింతే.

"నా కథ రాజుల కథ చెప్పమంటే..." అని దీర్ఘము తీసింది చిట్టి.


"నాన్నా! మరి వారిద్దరు యింకావున్నారా" అని అడిగాడు రాజు.

శ్రీమతి, నేను ఒకరి ముఖాలు ఒకరము చూసుకొని నవ్వాము.

"చీ! ఈ కథలావంటి పిల్లలకు చెప్పేది" అంది శ్రీమతి సిగ్గుతో.


WECO

మోటార్లు-పంపులు
మరియు
మోనో బ్లాక్‌లు



- చక్కని పరుగు.
- చిరకాల మన్నిక.
- ఖర్చులో తక్కువ.

మా తయారింపులు:

- ఎలక్ట్రిక్ మోటారులు.
- సెంట్రిఫ్యూగల్ పంపులు.
- డొమెస్టిక్ పంపులు.
- మోనోబ్లాక్ సెట్స్.

: వివరములకు :

వేక్‌ఫీల్డ్ ఇంజనీరింగ్ కంపెనీ
పీలమేడు [తపాలు పెట్టె నెం. 1623] కోయంబత్తూరు-641004


Edited and Published by A.N. Raghavachar, No 6-B, Murugesamudali Street, Madras-600001
Printed by G. Kulasekaram at Giridhar art Printers, 17&19, Badrian Street, Madras-600001